# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం: పరీక్షల విభాగం

పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్– 500 004.

email: coe@teluguuniversity.ac.in, www.teluguuniversity.ac.in

**ఆచార్య సి. మురళీకృష్ణ**
*పరీక్షల నియంత్రణాధికారి*


## ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలు/ పాఠశాలల సర్టిఫికెట్, డిప్లొమా కోర్సులు

## వార్షిక పరీక్షల ప్రకటన – 2023

దరఖాస్తు ఫారంను మరియు నియమాలనుwww.teluguuniversity.ac.in ద్వారా డౌన్ లోడ్ చేసుకుని నిర్ణీత రుసుం డి.డి. జతపరచిన దరఖాస్తు ఫారాన్ని పరీక్ష రాసే కళాశాల/ పాఠశాలల్లో సమర్పించవలసి ఉంటుంది.

**సర్టిఫికెట్ / డిప్లొమా కోర్సు వార్షిక పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఈక్రింది సూచనలు జాగ్రత్తగా చదివి దరఖాస్తును పూరించాలి.**

| | పరీక్ష ఫీజుల వివరాలు | | | |
|---|---|---|---|---|
| | సర్టిఫికెట్ | అటెండెన్స్ ఎగ్జంప్షన్ | డిప్లొమా | అటెండెన్స్ ఎగ్జంప్షన్ |
| రెగ్యులర్ విద్యార్థులకు | రూ. 1500/– | -- | రూ. 1800/– | -- |
| ప్రైవేటు విద్యార్థులకు | రూ. 1500/– | రూ. 2000/– | రూ. 1800/– | రూ. 2000/– |
| **అదనపు డిసిప్లేన్ లో ఒక్కొక్క దానికి (అడిషనల్ డిసిప్లేన్)** | | | | |
| రెగ్యులర్ విద్యార్థులకు | రూ. 1100/– | -- | రూ. 1300/– | -- |
| ప్రైవేటు విద్యార్థులకు | రూ. 1100/– | -- | రూ. 1300/– | -- |
| డిప్లొమా – సిద్ధాంతం రెండు పేపర్లు లేదా ప్రాయోగికం రెండు పేపర్లు (బ్యాక్ లాగ్) | -- | -- | రూ. 1500/– | -- |
| సర్టిఫికెట్ కోర్సు బ్యాక్ లాగ్ విద్యార్థులు | రూ. 1500/– | -- | -- | -- |

ఫీజు ఏదైనా జాతీయ బ్యాంకు నుంచి ‘Registrar, P.S. Telugu University, Hyderabad’ పేర హైదరాబాదులో చెల్లుబాటు అయ్యే విధంగా డి.డి. తీసుకొని పరీక్ష దరఖాస్తు ఫారంతో జతచేయాలి.

**గమనిక:** అంధ విద్యార్థులకు పరీక్ష ఫీజు మినహాయింపు ఉంటుంది. అంధ విద్యార్థులు సంబంధిత సర్టిఫికెట్ జెరాక్స్ ప్రతిని జతపరచవలసి ఉంటుంది.

**పరీక్ష ఫీజు చెల్లింపు తేదీలు:**

1. సాధారణ రుసుంతో తేది: 9.3.2023 నుండి 10.4.2023 వరకు
2. రూ. 1000/–లు ఆలస్యపు రుసుంతోతేది: 11.4.2023 నుండి 24.4.2023 వరకు

పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలు సంబంధిత కళాశాల/ పాఠశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో సమర్పించవలసిన చివరి తేదీలు:

1. సాధారణ రుసుంతో తేది: 10.4.2023
2. రూ. 1000/–లు ఆలస్యపు రుసుంతో తేది: 24.4.2023

విద్యార్థులు సమర్పించిన దరఖాస్తులు సంబంధిత కళాశాల / పాఠశాల ప్రిన్సిపాల్స్ ధ్రువీకరించి (పరిశీలన అనంతరం) పరీక్షల నియంత్రణాధికారి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు వారికి తేది:29.4.2023, సా. 5.00 గంటల లోపు పంపాలి. ఆ తర్వాత అందిన దరఖాస్తులు ఎట్టి పరిస్థితులలోనూ అంగీకరించబడవు.

**నిబంధనలు:**

1. దరఖాస్తులో పేర్కొన్న వివరాలన్నీ అభ్యర్థుల స్వంత దస్తూరితో ఉండాలి, ఏమైనా తప్పుడు సమాచారం ఇచ్చినట్లయితే అందుకు పూర్తి బాధ్యత అభ్యర్థులే వహించవలసి ఉంటుంది. అడిషనల్ డిసిప్లిన్ లో హాజరయ్యే వారు అటెండెన్స్ ఎగ్జంప్షన్స్ ఫీజు చెల్లించవలసిన అవసరం లేదు.
2. అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు పరిశీలించబడవు. తిరస్కరించబడిన దరఖాస్తులు మరియు పరీక్ష **ఫీజు డి.డి. ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడవు.**
3. బ్యాక్‌లాగ్ పరీక్ష రాసే రెగ్యులర్ / ప్రైవేటు అభ్యర్థులు అంతకుముందు పరీక్షలకు హాజరై, తీసుకున్న మార్కుల జాబితా జిరాక్స్ ప్రతిని దరఖాస్తుతోపాటు జతచేయాలి.
4. **సర్టిఫికెట్ కోర్సు పరీక్ష రాసే విద్యార్థులకు2023 జూలై 1వ తేదీ నాటికి 14 సంవత్సరాల వయస్సు నిండినవారై ఉండాలి. నిర్ణీత వయస్సు 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న విద్యార్థులు పరీక్ష రాయడానికి అర్హులు కారు. Cut-off తేదీ దాటని వారి దరఖాస్తులను పరీక్షలకు అనుమతించడం జరగదు. ఈ విషయంలో సంబంధిత కళాశాలలు / పాఠశాలల వారే పూర్తిగా స్క్రూటినీ చేసి అర్హులైన విద్యార్థుల దరఖాస్తులను మాత్రమే విశ్వవిద్యాలయానికి పంపవలసి ఉంటుంది.**
5. **డిప్లొమా కోర్సు పరీక్ష రాయడానికి సర్టిఫికెట్ కోర్సు పాస్ అయిన తర్వాత రెండు సంవత్సరాల వ్యవధి ఉండాలి.**
6. పూర్తి చేసిన దరఖాస్తుల్ని పరీక్ష రాయదలచిన కళాశాల /పాఠశాలలోనే సమర్పించాలి. పరీక్ష తేదీకి వారం ముందుగా అదే కళాశాల / పాఠశాల నుంచి హాల్ టికెట్లు పొందాలి.
7. పరీక్షలు 2023 జూన్/జులై రెండవ వారంలో జరగవచ్చు. తేదీలు, టైం-టేబుల్ వివరాలు ప్రిన్సిపాల్ కు పంపడం జరుగుతుంది.
8. దరఖాస్తు మొదటి పేజి పై భాగంలో రెగ్యులర్/బ్యాక్ లాగ్ పరీక్షల్లో దేనికి హాజరయ్యేది స్పష్టంగా తెలపాలి.
9. **డిప్లొమా కోర్సు: సిద్ధాంతం పేపర్-1, పేపర్-2లో ఏ ఒక్కటి తప్పినా తిరిగి రెండు పేపర్లు రాయవలసి ఉంటుంది. అలాగే ప్రాయోగికం (ప్రాక్టికల్)లో కూడా ఏ పేపరు తప్పినా రెండు పేపర్లు పరీక్షలు రాయవలసి ఉంటుంది.**
10. **సర్టిఫికెట్ కోర్సు :సిద్ధాంతం, ప్రాయోగికంలో ఏ ఒక్కటి తప్పినా తిరిగి రెండు పేపర్లు రాయవలసి ఉంటుంది**
11. సిద్ధాంతం పరీక్షలకు సంబంధించి కనీసం **ఐదుమంది**, ప్రాయోగిక పరీక్షలకు సంబంధించి ప్రతి అంశంలో కనీసం **ఐదుమంది** అభ్యర్థులు లేకపోతే ఆయా కళాశాలల /పాఠశాలల ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సమీప పరీక్షాకేంద్రం (విశ్వవిద్యాలయం కేటాయించిన)లో పరీక్ష రాయవలసి ఉంటుంది. సమీప కళాశాల / పాఠశాల రెండింటిలో తక్కువ అభ్యర్థులుంటే ఆ రెండు కళాశాల/పాఠశాలను కలిపి, ఒకే కేంద్రంలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. అభ్యర్థులు తమ హాల్ టికెట్స్ తీసుకొనే రోజు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రం వివరాలు వారు దరఖాస్తు చేసుకున్న కళాశాల/ పాఠశాల కార్యాలయంలో తెలుసుకోవచ్చు.
12. కర్ణాటక సంగీతం, మృదంగం, డోలు, కూచిపూడి నృత్యం, భరతనాట్యం, ఆంధ్రనాట్యం, పేరిణీ నృత్యం పరీక్షల్ని ఇంగ్లీషు లేదా తెలుగు భాషల్లో; కథక్ నృత్యం, తబల, సితార్, హిందూస్థానీ సంగీతం పరీక్షల్ని ఇంగ్లీషు, తెలుగు, హిందీ భాషల్లో మాత్రమే అభ్యర్థులు పరీక్షలు రాయవలసి ఉంటుంది. నోటిఫికేషన్ లో తెలిపిన కోర్సులకు మాత్రమే దరఖాస్తు చేయవలసి ఉంటుంది.
13. ఏ జిల్లాకు చెందిన ప్రైవేట్ అభ్యర్థులు ఆ జిల్లాలోగానీ లేదా సమీప జిల్లాలోని ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల /పాఠశాలలో మాత్రమే దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది. **ఇందు నిమిత్తం విధిగా ఆధార్ కార్డు జెరాక్స్ ప్రతి జతపరచాలి.** పరీక్ష రాయదలచిన కేంద్రం కళాశాల, పాఠశాలల ప్రిన్సిపాల్స్ ధ్రువీకరణ పొందని దరఖాస్తులు పరీక్షల నియంత్రణాధికారి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదుకు నేరుగా పంపినచో అట్టి దరఖాస్తులు తిరస్కరించబడును. ఈ విషయంలో ప్రిన్సిపాల్స్ తగు చర్య తీసుకోవలసి ఉంటుంది.

- ✓ **ముఖ్య గమనిక:** ఏదైనా కళాశాలలో ప్రతి కోర్సు (సర్టిఫికెట్, డిప్లొమా) నందు కనీసం ఐదుమంది విద్యార్థులు దరఖాస్తు చేసి ఉండాలి. అలా ఐదుమంది విద్యార్థుల కన్నా తక్కువమంది దరఖాస్తు చేసినట్లయితే, ఆ కోర్సు విద్యార్థులు వారికి విశ్వవిద్యాలయం కేటాయించిన కళాశాల (పరీక్షాకేంద్రం)లో మాత్రమే ప్రాయోగిక పరీక్షకు హాజరు కావలసి ఉంటుంది.

పరీక్షల నియంత్రణాధికారి

**వయస్సు ధ్రువీకరణకు సంబంధించి పదవ తరగతి మెమో, మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ, రెవెన్యూ శాఖ వారు ఇచ్చిన Birth Certificate మాత్రమే అనుమతించబడును. వాటి ఆధారంగానే అభ్యర్థి పేరు తండ్రిపేరు, సర్టిఫికెట్ పై నమోదు చేయడం జరుగుతుంది. School Bonafide Certificates పెట్టిన దరఖాస్తులు (Reject) తిరస్కరించబడును.**
**వివరాలకు ఆయా కళాశాలలు / పాఠశాలల ప్రిన్సిపాల్స్ ను సంప్రదించగలరు.**